క్రీడల్..!

- మేడ్చల్ జిల్లాలో అటకెక్కిన ఆటలు
- లేఅవుట్లు, పార్కుల్లోని క్రీడా ప్రాంగణాల్లో కానరానీ వసతులు
- ఒక్కో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి రూ.2 నుంచి రూ. 5 లక్షలు
- నిర్వహణ లేక కార్యాలయాల్లోనే ఆట వస్తువులు
- పట్టించుకోని యంత్రాంగం.. నిరూపయోగంగా ప్రాంగణాలు



గ్రామానికి దూరంగా కాలనీలు, ఇళ్లు లేని ప్రాంతంలో ఒక ప్రైవేట్ నిర్మాణ సంస్థ వెంచర్‌లో క్రీడా ప్రాంగణం

సాక్షి,మేడ్చల్ జిల్లా: క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అలంకార ప్రాయంగా మారాయి. నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా క్రీడా ప్రాంగణాల నిర్మాణం జరగకపోవడం తోనే ఈ దుస్థితి వచ్చిందన్న విమర్శలు ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల అలసత్వం , అధికారుల నిర్లక్ష్యం వల్ల క్రీడా ప్రాంగణాలు నిరూపయోగంగా మారడంతో ఆట వస్తువులు సంబంధిత శాఖ కార్యాలయాల్లో మూలుగుతు న్నాయి. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని పలు పంచాయతీలు, పురపాలక సంఘాల్లోని లేఅవుట్లు, పార్కు స్థలాల్లో రూ.లక్షలు వెచ్చిం చి నిర్మించిన ఈ క్రీడా ప్రాంగణాలు పూడిదలో పోసిన పన్నీరుగా మారాయి.

నగర శివారుల్లో..

నగర శివారు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 105 చోట్ల క్రీడా ప్రాం గణాలు నిర్మించినప్పటికీ అందులో వసతులు కరువయ్యాయి. బోడుప్పల్, పీర్జాదిగూడ, జవ హర్‌నగర్, నిజాంపేట్, మేడ్చల్, గుండ్లపోచం పల్లి, తూంకుంట, నాగారం, దమ్మాయిగూడ, ఘట్‌కేసర్, పోచారం, కొంపెల్లి, దుండిగల్ పుర పాలక సంఘాల్లో 178 క్రీడా ప్రాంగణాలు నిర్మిం చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే స్థలాల కొరత కారణంగా 46 పూర్తి చేశారు. అలాగే 61 పంచాయతీల్లో 81 క్రీడా ప్రాంగణాలకు 59 నిర్మించారు.

ఒక్కోదానికి రూ.2 నుంచి రూ.5 లక్షలు..

ఒక్కో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి అప్పటి సర్కారు ఆట స్తువులు, మౌలిక వసతుల కల్ప నకు రూ. 2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు నిధులు కేటాయించింది. అయితే ఇందులో 35 శాతం క్రీడా ప్రాంగణాలను లేఅవుట్లు, పార్కు స్థలాల్లో నిర్మించడంతో పట్టణ, గ్రామీణా క్రీడా కారులకు ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయింది.

చాలావరకు నిరూపయోగమే..

మేడ్చల్ జిల్లాలో నిర్మించిన 105 క్రీడా ప్రాం గణాల్లో చాలావరకు నిరూపయోగంగా మారయి. ఆట వస్తువులు, పరికరాలు సమకూ ర్చినప్పటికి వసతుల లేమితో సంబంధిత శాఖ కార్యాలయాల్లో అవి నిరూపయోగంగా మూలుగుతున్నాయి. మరికొన్ని చోట్ల క్రీడా శిక్ష కులు లేకపోవడంతో చెట్ల పొదలతో క్రీడా ప్రాం గణాలు బోసిపోయి కనిపిస్తున్నాయి. కొన్నిచో ట్ల క్రీడా ప్రాంగణాలకు ప్రహరీ లేకపోవడం తోనూ ఇబ్బందిగా మారింది.

నిధుల దుర్వినియోగం..

జిల్లాలోని పట్టణాలు, గ్రామ పంచాయతీల్లో బిల్డర్లు, పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి పరికరాలు సమకూర్చగా వాటిని కొనుగోలు చేసినట్లు పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, ఉద్యోగులు బిల్లుల పత్రాలు చూపించి డబ్బులు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే క్రీడా ప్రాంగణాలకు కేటాయించిన ఉపాధి హామీ పథకం నిధులు, దాతల విరాళాల్లో చాలావరకు దుర్వినియోగమైనట్లు ప్రచారమవుతోంది.

స్థల సేకరణలోనూ నిర్లక్ష్యం..

పట్టణాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగ ణాల నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ ప్రక్రియలో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధులు అలసత్వం స్పష్టమైంది. దీం తో లక్ష్యానికి అనుగుణంగా క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు చేపట్టలేకపోయారన్న విమర్శలు అప్పట్లోనే వెల్లువెత్తాయి.

దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలోని చరిత్ర విభాగంలో ఎం ఏ హిస్టరీ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని చరిత్ర విభాగాధిపతి ప్రొఫెసర్ రఫీవుల్లాఅజ్మీ పేర్కొన్నారు. ఎంఏ హిస్ట రీలో మొత్తం 30 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రాడ్యు యేషన్‌లో మార్కుల (మెరిట్) ఆధారంగా అడ్మిషన్లు ఇవ్వబడుతా యన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సంద ర్శించాలన్నారు. ఫోన్ నంబర్లు 9818754676,9454137901, 7007089699లలో సంప్రదించాలని సూచించారు.

ఓపెన్‌టెక్స్ కార్యాలయం ప్రారంభం

రాయదుర్గం: గచ్చిబౌలిలో ఓపెన్‌టెక్స్ నూతన కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఓపెన్‌టెక్స్ రీజియన్ వర్క్‌ఫో ర్స్‌లో పెట్టుబడి 25 శాతం వృద్ధిని నమోదు చేసిందని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్, చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ ముహిమజ్జాబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని ఇంజ నీర్లు వ్యాపార క్లౌడ్‌ల కోసం ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కార్యకలా పాలకు నాయకత్వం వహించనున్నారన్నారు.కార్యక్రమంలో సం స్థ అధికారులు రమా భమిడిపాటి, ప్రసాద్ వేమూరు, ఇతర అధి కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓయూ భూములను కాపాడాలి

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ భూములను కాపాడాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షకార్యద ర్శులు బారి అశోక్‌కుమార్ యాదవ్, వడ్డె గణేష్ సోమవారం డిమాండ్ చేశారు. వర్సిటీ క్యాంపస్ సరిహద్దులో గల స్థలాన్ని ఆక్ర మించి కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండగా కోర్టు వివాదం లో ఉన్న (యథాతథ స్థితి) ఉన్న భూమిలో మరికొందరు తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఏకంగా అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారన్నారు. వర్సిటీ అధికారులు స్పందించి నూతన నిర్మాణాలను కూల్చివేయాలని లేకుంటే భవనాలను నేలమట్టం చేస్తామన్నారు.

ఓయూలో మోదీ దిష్టిబొమ్మ దహనం

ఉస్మానియా యూనివర్సిటీ: నీట్‌లో జరిగిన అక్రమాలను నిరసిస్తూ ఓయూలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను ఎస్ఎస్‌యూఐ నాయకులు దహనం చేశారు. ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షులు మేడ శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకోతో ఆందోళన చేపట్టారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకుల అండతో నీట్ పేపర్ లీక్ అయిందని ఆరోపించారు. నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహిం చాలని డిమాండ్ చేశారు.

విచారణ చేపట్టాలి..

నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై కమిటీ వేసి విచారణ చేప ట్టాలని తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎంతో కష్టపడి చదివి పరీక్ష రాసిన విద్యార్థులకు ఫలితాల్లో అన్యాయం జరుగుతుం దన్నారు. ఒకే పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు టాప్ ర్యాంకులు రావడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రాజకీయ నాయ కులు, కార్పొరేట్ శక్తుల అండతోనే అక్రమాలు జరిగినట్లు తెలు స్తోందన్నారు. ఎన్‌టీఏను రద్దు చేసి కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యం లోనే తిరిగి నీట్ పరీక్షను నిర్వహించి మెరిట్ స్టూడెంట్స్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వాంబేకాలనీ సమస్యలను పరిష్కరిస్తా



కాలనీలోని సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కాలనీవాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంక టేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆయన మంగళవారం జీహెచ్‌యంసీ అధికారులు, కాల నీవాసులతో కలిసి వాంబే కాలనీలో పర్యటిం చారు. సమస్యలను పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వాంబే కాలనీల్లో కొన్ని చోట్ల బిల్డింగ్‌ల మధ్య నూతన డ్రైనేజీ లైన్ నిర్మించి, ప్రధాన లైన్‌కు కలిపి సమ స్యను పరిష్కరించాలని, తాగునీరు సమస్య లేకుండా చూడాలని వాటర్‌వర్క్స్ అధికారులకు తెలిపారు. కాలనీలో అనేక చోట్ల మట్టి కుప్పలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. లేకుం టే వర్షాకాలంలో కుత్బుల్లాపూర్ నుంచి వచ్చే వరద నీటితో ఇబ్బందులు వస్తాయన్నారు. కాల నీలో అవసరమైన సీసీ రోడ్ల కోసం ఎస్టిమేషన్ వేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ యంసీ అధికారులు ఏఇ శ్రావణి, వాటర్‌వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, వర్కు ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్ఆర్‌పి నాగేశ్వర్‌నాయక్, ఎంటమాలజీ సూప ర్‌వైజర్ నరసింహులు, సూపర్‌వైజర్ శివ, ఎస్ ఎఫ్ఎ సుదర్శన్, వెంకట్‌రెడ్డి, నాయకులు సమ్మా రెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట్‌నాయక్, అగ్రవాసు, పోశెట్టి గౌడ్, నరసింహ, సన్యాసిరావు, వాంబే కాలనీవాసులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ తులసినగ ర్‌లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పనులను నాణ్యతతో చేయాలన్నారు. రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చూడాలని అధి కారులకు సూచించారు.

జీహెచ్ఎంసీ మేయర్‌ను కలిసిన కార్పొరేటర్

జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని మంగళవారం ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వాంబేకాల నీలోని సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాంబే కాలనీలోని మట్టి కుప్పలు తొలగించి, కాలనీలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. సమస్యలకు స్పందించిన మేయర్ సానుకూలంగా స్పందించి త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణం

మూసాపేట: భరత్‌నగర్‌కాలనీలోని హరిహర క్షేత్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణం 12వ తేదీ నిర్వహించ నున్నట్లు ఆలయ అర్చకులు బలరామకృష్ణులు తెలిపారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అనంతరం కల్యాణం, అన్న సమారాధన ఉంటుందన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందన గర్‌లోని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి పుష్కర బ్రహ్మోత్సవ వేడుకలు ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ప్రారంభం సందర్భంగా బుధవారం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారా యణం, భగవత్ ప్రార్థన, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అంకురార్పణ, ప్రతిష్ఠ రుత్విక్ వర్ణం, యాజమాన్య దీక్ష స్వీకరణ, నివేదన, మంగళ శాసనం వంటి పూజా కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం



మూసాపేట: మూసాపేట వడ్డెర బస్తీలో మంగళ వారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మూసాపేట డివిజన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్నూ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా షుగర్, థైరాయిడ్, సాధారణ చికిత్సలు నిర్వ హించుకున్నారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 7 ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని తెలి పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి, డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్, రాకేష్, సాయి, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్, పాండు ముదిరాజ్, ప్రవీణ్, టింకు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 47, వంకాయ 23, బెండకాయ 50, పచ్చిమిర్చి 55, బజ్జిమిర్చి 65, కాకరకాయ 45, బీరకాయ 55, క్యాబేజి 21, బీన్స్ 85, క్యారెట్ 40, గోబిపువ్వు 23, దొండకాయ 23, చిక్కు డుకాయ 55, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికం 63, ఆలుగడ్డ 35, కీరా 28, దోసకాయ 28, సొరకాయ11, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 75, ఉల్లిగడ్డ 39, మామిడికాయ 10 నుంచి 15, అరటికాయ 10 నుంచి 12, చామగడ్డ 40, ముల్లంగి 4 నుంచి 5, చిలగడ దుంప 35, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 50 నుంచి 60, మునగకాయలు 5 నుంచి 6, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 220, అల్లం 200, వెల్లుల్లి 240, చింతపండు 120, పం డుమిర్చి 80, ఉసిరి 60, వేరుశెనగ నూనె 165, పామాయిల్ నూనె 97లుగా ఉన్నాయి.

అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఘట్‌కేసర్: ఇబ్రహీంపట్నంలోని తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాధిక మంగళ వారం ఓ ప్రకటనలో తెలిపారు. చరిత్ర, రాజనీతి శాస్త్రం, భూగోళ శాస్త్రం, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులు బోధించేందుకు ఆసక్తి గల అతిథి మహిళా అధ్యాపకులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ సెట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో ఈ నెల 18న ఉదయం 10 గంటల్లోపు కళాశాలలో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. డెమో ఆధారం గా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఆయా సబ్జె క్టులో ఎంఏ పూర్తి చేసి ఉండాలని, ఎస్ఈటీ, ఎస్ ఈటీ, పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉం టుందని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌ఓసీ పత్రం అందజేత



లబ్ధిదారుడి కుటుంబీకులకు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆస్‌బెస్టాస్ కాలనీకి చెందిన బేవర శ్రీమాన్విత అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయలు, సుబ్రహ్మణ్యేశ్వరరావులకు చెందిన ముఖ్యమం త్రి సహాయ నిధి లక్ష రూపాయలకు చెందిన ఎల్ ఓసీ పత్రాలను మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుప త్రిలో చికిత్స పొందిన నిరుపేదలు, అభా గ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, బ్రిక్ శ్రీనివాస్, రవి శంకర్, శ్రీజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎంటమాలజీ సిబ్బందికి సహకరించండి



అంబీర్ చెరువులో దోమల నివారణకు ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్ వేస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ అంబీర్ లేక్‌లోని ప్రగతినగర్ చెరువులో, బేబీ పాండ్‌లో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎం టమాలజిస్ట్ సంధ్య సూచనలతో మంగళవారం అంబీర్ చెరువు సొసైటీ మెంబర్ నరేష్, సూపర్ వైజర్ డి. నరసింహులు, సిబ్బంది కె. మురళి, గిరి, రమేష్‌లు అంబీర్ చెరువులో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. దోమల నివార ణలో భాగంగా దోమ పిల్లల పెంపుదలను అరికట్టే విధంగా ఆయిల్ బాల్స్ వేశారు. వర్షాకా లన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడైతే ఎక్కువ రోజులు నీరు నిలువ ఉంటుందో ఆ గుంతల్లో, మురికి చెరువుల్లో ఎంఎల్ఓ ఆయిల్ బాల్స్, పని కిరాని ఇంజిన్ ఆయిల్, కిరోసిన్ వేసి దోమల నివారణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇం ట్లో ఉన్నటువంటి పాత వస్తువులు, టైర్లు, మొక్కల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

పేదవిద్యార్థులకు 'ముత్తూట్' చేయూత

సామాజిక సేవలో భాగంగా ఆర్థికసాయం

హిమాయత్‌నగర్: సామాజిక సేవ ద్వారానే సమాజంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీరామమూర్తి అన్నారు. మంగళవారం హిమా యత్‌నగర్ లిబర్టీలోని ముత్తూట్ ఫైనాన్స్ సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల చదువుకు, పేద యువతుల వివాహానికి ఆర్థిక చేయూత కోసం ముత్తూట్ వివాహ సన్మానం – 2024 పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులతో కలిసి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది పేద మహిళలకు, 13 మంది బీటెక్, ఎంబీబీఎస్ చేస్తున్న విద్యార్థులకు ఆర్థిక సహా యాన్ని తెలంగాణ, ఏపీ జోనల్ మేనేజర్ జితేంద్ర కుమార్‌తో కలిసి ఆయన అందజేశారు. ముత్తూట్ ఫైనాన్స్ యాజమాన్యం పేదలకు ఆర్థికంగా చేయూతనివ్వడం గొప్ప విషయమని శ్రీరామమూర్తి కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

డేటాసైన్స్ కోర్సులకు భారీగా డిమాండ్

బంజారాహిల్స్: యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో ఈ విద్యా సం వత్సరానికి సంబంధించిన అకాడమిక్ కేలండర్‌ను ప్రిన్సిపాల్ జె.ల క్ష్మణ్‌నాయక్ మంగళవారం విడుదల చేశారు.లైఫ్ సైన్స్, డేటా సైన్స్ కోర్సులకు ఈ సంవత్సరం డిమాండ్ పెరిగిందన్నారు. ఈ నేపథ్యం లో అధిక సంఖ్యలో విద్యార్థులు ఆయా కోర్సుల్లో ప్రవేశాలు పొంది నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దోస్త్ వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకుని ఈ నెల 29 నుంచి జులై 5 వరకు సెల్ఫ్ రిపోర్ట్ చేసుకోవాలని సూచించారు. సైఫాబాద్ సైన్స్ కాలేజ్ గత ఏడాది నుంచి డిమాండ్ కోర్సులు డేటా సైన్స్(యూజీ, పీజీ), హానర్స్ (నాలుగు సంవత్సరాల కోర్సు), స్టాటిస్టిక్స్ కాంబినేషన్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్‌నాయక్ కోరారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ నవనీత, హాస్టల్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షలు



కేంద్ర హోం శాఖ సహాయమంత్రిగా ఇటీవల బండి సంజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వంచ మధుసూదన్‌రెడ్డి, పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి మంగళవారం ఆయనను మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– కూకట్‌పల్లి

చేను కాదిది.. చెరువే.!



పచ్చని మైదానాన్ని తలపిస్తున్న ఈ చిత్రం చేను కాదు. ఇది హస్మత్‌పేట బోయిన్ చెరువు. గుర్రపు డెక్క పెరిగిపోయి ఇలా పచ్చగా కనిపిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. చెరువు పరిసరాల్లో దోమల బెడద పెరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువు ఒడ్డు మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి డంపింగ్ కేంద్రాన్ని తలపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

– ఓల్డ్‌బోయిన్‌పల్లి

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు

రాయదుర్గం: మనిషి దైనందిన జీవితంలో ఎన్ని పనులున్నా ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలని ఇం జనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌ లిలోని 'ఎస్కీ' ప్రాంగణంలో మంగళవారం ఎస్కీ సిబ్బంది, అధికారులు, వివిధ విభాగాల్లో శిక్షణ కోసం వచ్చిన అభ్యర్థులకు గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారం భించిన ఆయన మాట్లాడుతూ మనిషి ఆరోగ్యం గా ఉన్నప్పుడే ఏ పనైనా చేయగలరన్నా రన్నారు. అప్పుడప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. అం తకుముందు వైద్యులు బీపీ షుగర్, టెంపరేచర్, ఆర్థో తదితర పరీక్షలు నిర్వహించారు. కార్య క్రమంలో గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి డాక్టర్లు మదానీ, ప్రవీణ్, శ్రీదేవి, ఆకాంక్ష, నర్సులు, సిబ్బంది ఎస్కీ ఫ్యాకల్టీ లక్ష్మీకాంతారావు, అమర్ నాథ్, రాజశేఖర్‌రెడ్డి, మనోహరాచారి, ఆదినారా యణ, చంద్రకళ, ఆది, నరేష్, పద్మావతి, శ్రీధర్, తిలక్, కవిత, చంద్రమోహన్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మాకూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

'సీఏపీఎఫ్‌పీడబ్ల్యూఏ' అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి



మంత్రి సీతక్కకు వినతి పత్రం శ్యాంసుందర్ రెడ్డి తదితరులు

లక్డీకాపూల్: కేంద్ర పోలీసు విభాగంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ పర్సనల్ వెల్ఫేర్ అసోసియేషన్ (సీఏ పీఎఫ్‌పీడబ్ల్యూఏ) అధ్యక్షుడు కె. శ్యాం సుందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళ వారం సంఘం సభ్యులు ప్రజావాణిలో మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. తామంతా సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, సీఐఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్‌బీ, అస్సాం రైఫిల్స్ విభాగాల్లో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందామ న్నారు. ఆర్మీ ఉద్యోగుల తరహాలో తమకు కూడా సంక్షమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సంక్షేమ బోర్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 2012లో ఆదేశాలు జారీ చేసింద న్నారు. ఆ మేరకు హరియాణా, హిమాచల్ ప్రదేశ్, గోవా, కేరళలలో ఆయా రాష్ట్ర ప్రభు త్వాలు కేంద్ర మాజీ పోలీసు బలగాలకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు.

స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి..

- రవాణాశాఖ అధికారులు
- నేటి నుంచి విద్యాసంస్థలు ప్రారంభం




బస్సు లోపల పరిశీలిస్తున్న ఎంవీఐ

పటాన్‌చెరు టౌన్: స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్ప నిసరి అని, లేని ఎడల సీజ్ చేస్తామని రవాణాశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈనెల 12 నుంచి విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికా రులు స్కూలు బస్సుల ఫిట్‌నెస్‌ను పరీక్షిస్తున్నారు. ఇప్పటివరకు ఆర్టీఓ కార్యాలయంలో వివిధ స్కూళ్లకు చెందిన 388 బస్సులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్‌లు ఇచ్చారు. ఇంకా 95 బస్సులు ఫిట్‌నెస్ పరీక్ష చేయించు కోవాల్సి ఉందని రవాణశాఖ అధికారులు తెలిపారు. పటాన్‌చెరు రవాణశాఖ కార్యాలయంలో పటాన్‌చెరు, అమీన్‌పూర్, రామచంద్రాపురం, జిన్నారం ,గుమ్మ డిదల మండలాలకు చెందిన స్కూళ్ల బస్సులు ప్రతి ఏడాది ఆర్టీఓ కార్యాలయానికి వచ్చి బస్సులకు ఫిట్ నెస్ టెస్ట్ చేయిస్తారు.

నిబంధనలు ఇవి..

- విద్యాసంస్థల బస్సులు విధిగా పసుపు రంగులోనే ఉండాలి.
- బస్సు సామర్థ్యాన్ని మించి విద్యార్థులను ఎక్కిం చుకోకూడదు
- బస్సు నడిపే డ్రైవర్‌కు హెవీ వెహికల్ లైసెన్స్ ఉం డాలి. డ్రైవర్ వయసు 55 ఏళ్లలోపు ఉండాలి. బస్సు నడిపేందుకు ఐదేళ్ల అనుభవం కలిగి ఉండాలి.
- మద్యం తాగి వాహనం నడపకూడదు. అలా చేస్తే లైసెన్స్ రద్దు అవుతుంది.
- పాఠశాలల బస్సు పదిహేనేళ్ల కాల పరిమితి దాట కూడదు
- కుడి, ఎడమవైపు పాఠశాలల పేరు, చిరునామా స్పష్టంగా రాయాలి
- డ్రైవర్ లైసెన్స్‌ను పాఠశాల యజమాన్యం విధిగా ఆర్టీఏ కార్యాలయంలో అందించాలి
- బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్‌కు సంబంధించిన పరికరాలు అందుబాటులో ఉండాలి
- అత్యవసర ద్వారం ఉండాలి, బస్సు డ్రైవర్, అటెం డర్ ఫోన్ నంబర్లు విధిగా ఉండాలి
- నెలకు ఒకసారి బస్సు డ్రైవర్‌కు బీపీ, షుగర్, కంటి పరీక్షలు విధిగా చేయించాలి
- ప్రతి బస్సులో ఫిర్యాదుల పుస్తకాన్ని అం దుబాటులో ఉంచాలి
- బస్సులో డ్రైవర్, అటెండర్ కచ్చితంగా యూని ఫామ్ ధరించాలి
- విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లే సమయంలో తిరిగి ఇంటి వద్ద వదిలే సమయంలో విద్యార్థులం దరూ బస్సు దిగారా లేదా చూసుకోవాలి. అలాగే రోడ్డు దాటించాల్సిన వస్తే వారిని రోడ్డు దాటించాలి.

కాలం చెల్లిన బస్సులను తీసివేస్తే సమాచారం ఇవ్వాలి



ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ పరీక్ష చేయించుకోవాలి. పటాన్‌చెరు రవాణశాఖ కార్యాలయంలో ఇప్పటివరకు 388 వివిధ విద్యా సంస్థల బస్సులకు ఫిట్‌నెస్ పరీక్ష చేసాం. ఇంకా 95 బస్సులు రావాల్సింద న్నారు. 12వ తేదీ పాఠశాలల ప్రారంభం నేపథ్యం లో ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై తిరిగితే బస్సులను సీజ్ చేయడంతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుం టాం. విద్యాసంస్థలు కాలం చెల్లిన బస్సులను తీసి వేస్తే రవాణశాఖకు సమాచారం ఇవ్వాలి.

–విజయరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్